
# యొర్దాను నది యొక్క మర్మము

## పాఠము-16




బైబిలులోని

అత్యున్నతమైన సత్యములు

*నీ వాక్యమే సత్యము. యోహాను 17:17*

బైబిలులోని అత్యున్నతమైన సత్యములు

పాఠము - 16

# యొర్దాను నది యొక్క మర్మము

**ముఖ్య గమనిక: ప్రతి వేద వాక్య సూచనల కొరకు, దయతో మీ బైబిలు గ్రంథమును పరిశీలన చేసి సమగ్రముగా చదవండి.**

ఈ పాఠనములోని వేద వాక్యములు చాల మట్టుకు చట్ట పూర్వకముగా ప్రచురణ చేయబడిన "కింగ్ జేమ్స్ వెర్షన్" (**Authorized KJV**) మరియు బైబిలు సొసైటీ ఆఫ్ ఇండియా వారు ప్రచురించిన(**BSI Telugu Version**) బైబిలు గ్రంథము నుండి ఉన్నది ఉన్నట్లుగా వ్రాయబడియున్నది.

ఈనాటి పాఠ్యాంశము **యొర్దాను నది యొక్క మర్మము** గురించి ధ్యానించెదము!

ఇది **మాత్రమే** ఇశ్రాయేలు దేశమంతటి ద్వారా ప్రవహించు నది ఇది పరిశుద్ధ గ్రంథమందే **చాలా "ప్రత్యేకమైన" నది.** క్రింది వాక్యాలలో మనం చదివినట్లైతే ఏక్కువసార్లు నమోదుచేసినట్లు కనుగొనగలం.

**2 రాజులు 5:10**

"ఎలీషా నీవు యొర్దానునదికి పోయి యేడు మారులు స్నానము చేయుము, నీ ఒళ్లు మరల బాగై నీవు శుద్ధుడవగుదువని అతనితో చెప్పుటకు ఒక దూతను పంపెను."



ఇచ్చట సిరియనుడైన నయమాను ప్రవక్తయైన ఏలీషాను అడిగి, యొర్దాను నదిలో తనంతటతానే ఏడు మార్లు వరుసగా స్నానము చేసినందు వల్ల తనకు కల్గిన కుష్టు వ్యాధి నుంచి స్వస్థత/ఆరోగ్యం పొందుకున్నాడు.

దాని తరువాత మరలా చదువుకుందాం –

**2 రాజులు 2:8/13,14**

**"అంతట ఏలీయా తన దుప్పటి తీసికొని మడత పెట్టి నీటిమీద కొట్టగా అది ఇవతలకును అవతలకును విడి పోయెను గనుక వారిద్దరు పొడినేలమీద దాటిపోయిరి."**

**"మరియు ఏలీయా దుప్పటి క్రింద పడగా అతడు దాని తీసికొని యొర్దాను ఒడ్డునకు వచ్చి నిలిచి ఒంటిమీది నుండి క్రిందపడిన ఆ దుప్పటిని పట్టుకొని నీటిమీద కొట్టి ఏలీయా యొక్క దేవుడైన యెహోవా ఎక్కడ ఉన్నాడనెను. అతడు ఆ దుప్పటితో నీటిని కొట్టగా అది ఇటు అటు విడిపోయి నందున ఎలీషా అవతలి యొడ్డునకు నడిచిపోయెను."**

ఇచ్చట మనం చదువుకున్నాం ప్రవక్తయైన ఏలియా తన శాలువా/దుప్పటితో యొర్దాను నదిని కొట్టగా అది కుడి ఎడమలతట్టుగా విభాగింపబడినది !!



ఇదే విధంగా ఎలీషా చేత ఎత్తబడినప్పుడు తరువాత కూడా చేసాడు.

**"సుడిగాలిచేత"**

దీని తరువాత ఈ యొర్దాను నది గురించి ఇక్కడ కూడా చదువుకుందాం.

**యెహొషువ 1:1-3**

**"యెహోవా సేవకుడైన మోషే మృతినొందిన తరువాత, యెహోవా నూను కుమారుడును మోషే పరిచారకుడు నైన యెహోషువకు ఈలాగు సెలవిచ్చెనునా సేవకుడైన మోషే మృతినొందెను. కాబట్టి నీవు లేచి, నీవును ఈ జనులందరును ఈ యొర్దానునది దాటి నేను ఇశ్రాయేలీయుల కిచ్చుచున్న దేశమునకు వెళ్లుడి. నేను మోషేతో చెప్పి నట్లు మీరు అడుగుపెట్టు ప్రతి స్థలమును మీకిచ్చు చున్నాను."**

ఇచ్చుట కూడా మనం చదువుదాం ఇశ్రాయేలీయులు 40 సంవత్సరాలు అరణ్యంలో సంచారం చేసిన తరువాత ఈ **యొర్దాను నదిని** దాటిన **తరువాతనే** వాగ్దాన భూమియైన కనానులో ప్రవేశిస్తారు.




ఇదే యొర్దాను నది గురించి మరలా ఇచ్చట కూడా చదువుదాం -


**మత్తయి 3:13**

**"ఆ సమయమున యోహానుచేత బాప్తిస్మము పొందుటకు యేసు గలిలయనుండి యొర్దాను దగ్గరనున్న అతనియొద్దకు వచ్చెను."**

అవునండి! యేసు ప్రభువు కూడా బాప్తిస్మము తీసుకోవాల్సి వచ్చినప్పుడు **యొర్దాను నదికి** వచ్చి అందులో బాప్తిస్మము తీసుకొనెను.



**పరిశుద్ధ గ్రంథంలో యొర్దాను నదికి గల ప్రత్యేకత ఏమిటి?**




**ఇది దేనిని సూచించుచున్నది ?**

ఈనాటి అధ్యయనంలో దీనిని సమాదానంగా అత్యధికమైన వెలుగుగా ప్రాత్రలు పోషిస్తున్నది !!

**మొట్టమొదటిగా నదిని గూర్చి, మరియు దాని ప్రవాహదిశను గూర్చి, వివరముగా అధ్యయనం చేద్దాం.**

చాలా నదులు పర్వతంపై నుంచి ప్రారంభమయ్యే విధంగానే **యొర్దాను నది** కూడా లెబానాను లోని సముద్ర మట్టం కన్నా **"9230" అడుగుల** ఎత్తులోగల **హెర్మోను పర్వతం** పై నుంచి **ప్రారంభమైనదై** మిక్కిలి ఘనతను మరియు స్థానాన్ని కల్గియున్నది.

ఈ పర్వతముపై **మంచు కురియడంతో నాలుగు ప్రవాహాలుగా** పారుతూ ఒక్క స్థలమందు కలిసి మడుగుగా ఏర్పడుతుంది దీనినే **"హులా సరస్సు"** అని పిలుస్తారు మరియు **"మెరొం సరస్సు"** అని కూడా పిలుస్తారు. ప్రస్తుతం ఈ సరస్సు చాలా **ప్రశాంతముగాను** మరియు **నిమ్మళముగాను** వుండి **పైకెత్తబడిన చాలా ఉన్నతమైన స్థాయిలో** పర్వతంపై యున్నది.



తరువాత మనం చూస్తాం దాని యొక్క ప్రవాహ దిశ **ఆకస్మికంగాను** మరియు అర్ధాంతరముగా క్రిందకు **తీయబడిన** విధంగా పర్వతంవెంబడి క్రింద వైపుకి ప్రవహిస్తూ మరి ఎక్కువ **మురికిగాను** మరియు **బురదగాను** మారుతుంది.

పర్వతం పైభాగం నుంచి క్రిందికి తన ప్రవాహ మార్గంలో కొద్ది దూరంలోనే అధికమైన మురికి/బురద స్థితిని పొందుకొని **గలిలయా సముద్రంలో** కలుస్తుంది.

గలిలియ సముద్రానికి ఎదురు దిశగా ప్రవహించు నీళ్ళు చాలా **స్వచ్ఛమైనదిగా/తేటగా** వుంటుంది కాని తరువాత దాని ప్రవాహదిశ **వంకరగా వంపులు తిరిగినదై** 55 మైళ్ళ దూర మార్గాన్ని కల్గియుంటుంది.

తరువాత ఇది **సముద్ర మట్టానికి దిగువగా 1300** అడుగులు కల్గియుండే **భూమియంతటి లోతైన ప్రదేశంగా** వుండే **మృత సముద్రములోనికి** కలిసిపోతుంది.

ఈ **మృత సముద్రపు అద్భుతం** యేమిటంటే ప్రతిరోజు కూడా **ఆరు మిలియన్ల టన్నులు (అరవై లక్షల టన్నులు)** నీరు మృత సముద్రంలో ప్రవేశిస్తుంది-

ఇంతవరకు అందులో నీరు పూర్తిగా **<u>నిండిందిలేదు,</u>** మరియు అందులో నుంచి **<u>బయటకు వెళ్లింది</u>** లేదు!!

**"మృత సముద్రం"** అన్న పేరునకు తగిన విధంగానే అందులో **జీవం లేనేలేదు** అని సూచిస్తుంది, అందులో ఉప్పు శాతం చాలా ఏక్కువగా వున్నందు వల్ల జీవించడం సాధ్యం కాదు.

అందులో **ఉప్పు** శాతం చాలా ఏక్కువగా వున్నందు వల్ల **జీవించడం** సాధ్యం కాదు.


**మరియు ఇక్కడే యొర్దాను నది ప్రవాహం ముగిస్తుంది.**

**వీటన్నిటిలోగల అర్థమేమి?**

**మనము నేర్చుకోదగ్గ పాఠము ఏదైనా వున్నదా?**

**అవునండి!! యొర్దాను నది మర్మమును కల్గియున్నది !**

**ప్రస్తుతం "యొర్దాను" అనగా అవరోహనం/దిగజారుట.**
**హెర్మోను పర్వతంపై యున్న "హులా సరస్సు" తన ప్రవాహాన్ని పర్వతం వెంబడి క్రిందికి ముంచుతూ రావడం ప్రారంభించినప్పుడు యొర్దాను నదిగా అగును.**




అవును ఈ యొర్దాను నదిని దేవుడు, మానవ జాతి పాపంలో పడి మరణించడం, వలన **మొదటి ప్రపంచం మరియు రెండవ ప్రపంచాన్ని** దైవిక ప్రణాళికతో కప్పియున్నాడు అని తెలియజేయుటకు **సూచనగా** ఇది వున్నది.

**ఇది అత్యద్భుతమైన మాదిరికరం !!**

ఇది ఎలాగనో ప్రస్తుతం చూద్దాం -

# 8

## హెర్మోను పర్వతము

ఈ పర్వతము **దేవుడు** గొప్పఘనత మరియు మహాత్మ్యముతో వున్నాడు అనడానికి **ప్రతిగా** యున్నది. ఇది దేవుడు తానే తనంతట చెప్పుకున్నట్లు క్రింది వాక్యములో చూడగలం...

**యెషయా 57:15**

**"<u>మహా ఘనుడును మహోన్నతుడును</u> పరిశుద్ధుడును నిత్యనివాసియునైనవాడు ఈలాగు సెల విచ్చుచున్నాడు నేను మహోన్నతమైన పరిశుద్ధస్థలములో..."**



కావున, చూడండి
హెర్మోను పర్వతము
**దేవునికే ఒక సూచనగా**
యున్నది.

## మంచు

**ఇది యేమి సూచించు చున్నది?**

దీనికి జవాబుగా మనం పరిశుద్ధ గ్రంథం నుంచి చదివినట్లైతే కనుగొనగలం –

**కీర్తనలు 133:2,3**

**"అది తలమీద పోయబడి అహరోను గడ్డము మీదుగా కారి అతని..., సీయోను కొండలమీదికి <u>దిగి వచ్చు హెర్మోను మంచు వలె నుండును...</u>"**

అవునండి! అహరోను తలపై **"అభిషేకతైలం"**,
**"హెర్మోను పర్వతంపై మంచుకు"**
పరమార్థంగా యున్నది.

అహరోనుపై అభిషేక తైలం **పరిశుద్ధాత్మకు చిహ్నముగా** యున్నదని మనకు తెలుసు.



కావున **"హెర్మోను పర్వతపు మంచు"** కూడా అదేవిధంగానే <u>**దేవుని యొక్క పరిశుద్ధాత్మను సూచించుచున్నది.**</u>

అవును! హెర్మోను పర్వతం దేవున్ని సూచించు విధంగానే **"మంచు"** కూడా దేవుని **"పరిశుద్ధాత్మను"** సూచించుచున్నది అని చూస్తాం.

## నాలుగు ప్రవాహాలు

### ఇది దేనిని సూచించుచున్నది?

పర్వతంలోను మరియు పర్వతంపైనను అనునది దేవుని సూచించుచున్నది. ఈ **"నాలుగు ప్రవాహాలు"** కూడా దేవునికి చెందిన దానినే అనగా అతని స్వభావాన్ని సూచించుచున్నది.

అవును మనం చెప్పగలం దేవుని గుణలక్షణములని!
దీన్ని గూర్చినటువంటి లోతైన వివరాలను రాబోయె తరగతులలో ధ్యానించుకుందాం.

ఈ రోజు మనం ఈ "నాలుగు ప్రవాహాలు" దేవుని గూర్చి ఏదో ఒక విషయాన్ని లేదా **"అతని స్వరూపం మరియు పోలికను"** సూచించుచున్నది.

## హుల్లా సరస్సు


### ఇది దేనిని సూచించు చున్నది?

ఈ సరస్సు **"మంచు"** పడడం వల్లను మరియు **"నాలుగు ప్రవాహములవలనను"** ఏర్పడు తున్నది.

ఇది మొదటి మనిషియైన ఆదాము అతని యొక్క పరిపూర్ణమైన సృష్టిని చాలా చక్కగా సూచించు చున్నది.

**"దేవుడు మన స్వరూపమందు మన పోలికె చొప్పున నరులను..."**
**(ఆదికాండము 1:26) మరియు**

**దేవుని పరిశుద్ధాత్మ శక్తిద్వారా...**
**(ఆదికాండము 2:7/ ప్రసంగి 12:7)**



**అవును! దేవుడు మానవున్ని అతని పోలికలోను స్వభావంలోను సృష్టించాడు మరియు జీవవాయువును అనుగ్రహించాడు.**

హులా సరస్సు **ఉన్నంతగా పైకెత్తబడిన స్థాయి** మానవ సృష్టిని భూమిమీద మిగిలిన అన్ని సృష్టులకన్న ఉన్నతంగాను మరియు పరిపూర్ణంగాను సృజించాడు అను దానిని సూచించు చున్నది.

**అవును! హుల్లా సరస్సు అనునది మానవుడు తన పరిపూర్ణ స్థితిలో సృజించబడిన స్థితిని, అతను పాపము చేయకమునుపు ఏదేను తోటలో అతను గడిపిన కాలపరిమితిని చిత్రీకరిస్తున్నది.**


## ఆకస్మికంగా త్రోయబడడం

### ఇది దేనిని సూచించుచున్నది?

ఏదేను తోటలో పాపము కారణంగా తన పరిపూర్ణ స్థితి నుంచి **పడిపోవడమును** సూచించుచున్నది.

అవును! పాపము యొక్క ఫలితంగా హటాత్తుగా అపరిపూర్ణతలో పడిపోయాడు దీనికి శిక్షగా మరణం వున్నది. (**రోమా 6:23 – "పాపమువలన వచ్చు జీతము మరణము"**)

ఇటువంటి పాప మరియు మరణ స్థితి ఆదాము యొక్క సంతతి మీదికి సంక్రమించింది మరియు సకల మానవ పరుగు క్రింది వాక్యంలో చదువుకుంటున్న విధంగా వుంది.



## రోమా 5:12

**"ఇట్లుండగా ఒక మనుష్యునిద్వారా పాపమును, పాపముద్వారా మరణమును లోకములో ఏలాగు ప్రవేశించెనో, ఆలాగుననే...మరణము అందరికిని సంప్రాప్తమాయెను."**

ఎలాగైతే **హటాత్తుగా త్రోయబడి** యొర్దాను నది ప్రవాహముల జలములు మురికిగా మారుతుందో, అదేవిధముగా పాపపు స్థితి ఎలా **పెరిగి** పోతున్నదో మరియు ఆదాము పిల్లల ద్వారా **వ్యాప్తిచెందినదానిని** సూచించుచున్నది.

## బురద నీరు

ఇది **పాపపు** మొత్తాన్ని మరియు **హీనదశను** మొదటి ప్రపంచంలో మానవుడు త్వరగా చేరుకున్న విధానాన్ని సూచిస్తున్నది. క్రింది వాక్యంలో చూపు విధంగా.

## ఆదికాండము 6:5

**"నరుల చెడు తనము భూమిమీద గొప్పదనియు, వారి హృదయము యొక్క తలంపులలోని ఊహ అంతయు ఎల్లప్పుడు కేవలము చెడ్డదనియు యెహోవా చూచి"**

ఇది మనకు తెలిసిన విధంగానే **దేవదూతలు** మానవ శరీరుల రూపంలో వ్యక్తమై "నరుల కుమార్తెలను" భార్యలుగా తీసుకొని నందున **"సగం దేవదూతలు మరియు సగభాగం మానవ శక్తితో"** క్రొత్త **జాతి** ఉత్పత్తి జరిగింది వారినే **నెఫీలీయులు** అంటారు.



అవును! ఈ క్రొత్త జాతి వారు ఎంతో **బలవంతులును** మరియు **గొప్ప మనోబలం** మానవుల కన్నా ఎక్కువ కల్గియుండియు **నైతికంగా అవినీతికి పాల్పడ్డారు** మరియు వారియొక్క అవినీతి "మార్గాలు" సాధారణమైన మానవులకు కూడా సంక్రమించి సమస్త ప్రపంచంకూడా బొత్తిగా అవినీతిగా మారింది మరియు పాపభరితమైనదని **ఆదికాండము 6వ** అధ్యాయములో చదువుతాం.

ఇలా సంభవించినటువంటి సమస్త పాపపు పరిమాణము మరియు **హీనత్వం** మరి ఎక్కువగా ప్రబలిన దానిని ఇచ్చట – **"బురద నీరుగా"** సూచించబడింది.

## గలిలయ సముద్రం

### ఇది దేనికి ప్రతిగా వున్నది?

ఇచ్చట మనం చూస్తున్నాం యొర్దాను నది మురికి/బురదతో నిండినదై తనంతట అదే <u>**అంతమౌతున్నట్లు**</u> తెలియపరుస్తూ **నీరు ఎక్కువ మోతాదులో వున్నటువంటి** గలిలయ సముద్రంలో ప్రవేశిస్తున్నది.

ఇది **మొదటి ప్రపంచపు** మానవాళి **జలప్రళయం వల్ల అంతమైనదని** సూచించు చున్నది.



**ఇలా స్వచ్ఛమైన యొర్దాను నీరు మరలా వేరొక స్థలం నుంచి ప్రవహించడం మొదలు పెట్టి గలిలయ సముద్రం నుంచి ప్రవహించడం ప్రారంభిస్తుంది.**

ఇది జలప్రళయం **తరువాత** ఎనిమిది మందితో వున్నటువంటి నోవాహు కుటుంబం నుంచి మానవ జాతి క్రొత్తగా వ్యాప్తిచెందిందనడాన్ని సూచించుచున్నది.

## వంకర మార్గం

**ఇది దేనిని సూచించుచున్నది?**

యొర్దాను నది యొక్క ఈ భాగం మానవ జాతి చరిత్రలో **రెండవ ప్రపంచంలో** మానవాళితో యేదో చేయాలని ఈ **వంపులు తిరిగిన వంకర మార్గం** కల్గియున్నది.




ఇది కూడా మానవాళి యొక్క పాప స్థితిని సూచిస్తున్నదని క్రింది వాక్యంలో చదువుకుంటాం –

**యెషయా 59:8**

**"...వారు తమకొరకు వంకరత్రోవలు కల్పించుకొను చున్నారు వాటిలో నడచువాడెవడును శాంతి నొందడు."**

అవునండి! మానవ జాతి యొక్క మార్గాలు మరలా **వంకర** మార్గాలుగా తయారయ్యింది. దీనిని వాక్యంలో చదువుకుంటాం –

**ప్రసంగి 7:29**

**"...దేవుడు నరులను యథార్థవంతులనుగా పుట్టించెను గాని వారు వివిధమైన తంత్రములు కల్పించుకొని యున్నారు."**

అవును మనుష్యుల వంకరతనం(**పాపపు మార్గాలు**) వారియొక్క జీవితాలలో **స్థిరపడినట్లు** ఈ వాక్యంలో చదువుకుంటాం –

## సామెతలు 14:12

**“ఒకని యెదుట సరియైనదిగా కనబడు మార్గము కలదు అయితే తుదకు అది మరణమునకు త్రోవతీయును.”**



అవును! **“<u>పాపపు మార్గాలే</u>”** “మరణపు మార్గాలు” ఎట్లనగా పాపము ద్వారా **మాత్రమే** మరణం వస్తుంది.

మానవజాతి పాపపు మార్గంలో స్థిరపడియున్నారు కాని వారి యొక్క **“పాప మార్గాలు”** ప్రస్తుతం వారికి **<u>మంచిగా కనిపిస్తుందని</u>** చదువుకుంటాం –

అవును! అన్నీ పాపపు మార్గాలు కూడా మానవ జాతికి సహజముగాను మరియు మంచితనముగాను కనిపిస్తున్నది!

మన కళ్ళు మూసుకొని, మనం చేసే **క్రియలను, మాట్లాడుటను** మరియు **ఆలోచించుటను** మరియు ప్రపంచంలో నేడు **సాదారణంగా** వుండే వాటిని ఆలోచించండి. **"పాపవు మార్గాలు"** ఏదైతే వున్నదో అంత మేరకు మీరే గుర్తించ గల్గుతారు.

**ప్రస్తుతం మనుష్యునికి అది మంచితనం అనిపించవచ్చు!!**

వాస్తవానికి **ఈ ప్రకృతిలో** ఎంతో అందంగా సూచించుచున్నది యొర్దాను నది యొక్క **వక్రీకృత మార్గం** గలిలయ సముద్రాన్ని వీడినప్పటి నుంచి అది వెళ్ళి మృత సముద్రంలో కలిసిపోతుంది.

**అవునండి! ఇదే రెండవ ప్రపంచపు మొత్తం కాలపు సమయం.**

## మృత సముద్రం

**యోర్దాను నది యొక్క గమ్యస్థానం మరియు చిట్ట చివరి ముగింపు మృత సముద్రము.** కావున అది దేనిని సూచించుచున్నది?

ఇది మానవాళి యొక్క **ఆకరి గమ్యస్థానమును** సూచించు చున్నది. దీనినే క్రింది వాక్యంలో చదువుకుందాం.

సామెతలు 14:12 – **"...అయితే తుదకు అది మరణమునకు త్రోవతీయును"**

అవునండి! మృత సముద్రం "సమాధిని" లేక **మరణ స్థితిని** పరిశుద్ధ గ్రంథంలో **నరకమునకు వాస్తవమైన** అర్ధమును సూచిస్తున్నది.



ప్రతిరోజు 60 లక్షల టన్నుల నీరు మృత సముద్రంలో ప్రవేశిస్తున్నప్పటికి అది నిండకుండా వుండడం దేనిని సూచుస్తున్నది?

దీనికి జవాబు క్రింది వాక్యంలో కనుగొనగలం –

**సామెతలు 30:16**

**"అవేవనగా పాతాళము(ఆంగ్లములో బైబిలులో సమాధి), కనని గర్భము, నీరు చాలును అనని భూమి, చాలును అనని అగ్ని".**

అవునండి! "సమాధి" **నిండనూ** నిండదు చాలును అని అనదు **దీని సామర్థ్యము అనంతము!**.

**సముద్ర మట్టానికన్న 1300 అడుగులు లోతులో మృత సముద్రం నీటిమట్టం వున్నది.**

**ఇది దేనిని సూచిస్తుంది?**

ఈ యొర్దాను నది ప్రారంభములో 9000 అడుగుల నీటిమట్టం కన్న **ఎత్తులో** ప్రారంభమై 1300 అడుగుల సముద్రపు నీటి మట్టం కన్న **తక్కువలో** అంతమవుతున్నది.

మానవుడు జంతువుల స్థాయి కన్న దిగజారి పొవడాన్ని సూచిస్తున్నది.

(**"సముద్రపు నీటి మట్టం"** లేక స్థాయి జంతువుల సృష్టించబడిన స్థితిని సూచిస్తున్నది.)

**అవును! మానవ జాతి భయంకరంగా నైతికంగా హీనమైనారు మరియు పాపపు మార్గాలలో పడిపోయారు.**

ఈ పడిపోయిన మానవజాతి దృశ్యాన్ని **మాదిరికరంగా** దానియేలు:4:32-37 లో చూడవచ్చు-

బబులోను యొక్క **నెబుకద్నెజరు అను రాజు "ఏడు సార్లు"** పడిపోయిన స్థితిని అనుభవించి జంతువులుగా మారి జంతువుగా ప్రవర్తించడం అక్కడ చూస్తాం.

ఇది దేవుని **దైవీక ప్రణాళికలో** మానవ జాతి యొక్క అనుభవాలకి చిత్రముగా వున్నది. **"ఏడు సార్లు"** అంటే దీని అర్థం మనం రాబోయే తరువాతి తరగతులలో ధ్యానించబోతున్నాం.

ఇదే మనం చూస్తున్నాం యొర్దాను నది **పరిపూర్ణమైన స్థితికి చిత్రముగాను** మరియు తరువాత **పడిపోయినటువంటి** మానవజాతిని మరియు **మొదటి, రెండవ** ప్రపంచములోని మానవజాతి యొక్క **అనుభవాలని** చూస్తున్నాం.

## ఈ మానవజాతి యొక్క అంతం ఇదేనా?

దేవుని కృపద్వారా దీనికి సమాధానం **"కాదు"** అని.
క్రింది వాక్యంలో ఒక **సువార్త** కనుగొనబడింది

### యెహెజ్కేలు 47:1-12

**"అతడు మందిరపు గుమ్మమునకు నన్ను తోడుకొని వచ్చెను మందిరము తూర్పుముఖముగా ఉండెను, నేను చూడగా మందిరపు గడపక్రిందనుండి నీళ్లు ఉబికి తూర్పుగా పారుచుండెను. ఆ నీళ్లు బలిపీఠమునకు దక్షిణముగా మందిరపు కుడిప్రక్కను క్రిందనుండి పారుచుండెను, పిమ్మట ఆయన ఉత్తరపు గుమ్మపు మార్గముగా నన్ను నడిపించి చుట్టు త్రిప్పి తూర్పునకు పోవుదారిని బయటిగుమ్మమునకు తోడుకొని వచ్చెను. నేను చూడగా అచ్చట గుమ్మపు కుడిప్రక్కను నీళ్లు ఉబికి పారుచుండెను. ఆ మనుష్యుడు కొలనూలు చేత పట్టుకొని తూర్పు మార్గ మున బయలు వెళ్లి వెయ్యి మూరలు కొలిచి ఆ నీళ్లగుండ నన్ను నడిపింపగా నీళ్లు చీలమండ లోతుండెను. ఆయన మరి వెయ్యి మూరలు కొలిచి నీళ్లగుండ నన్ను నడిపింపగా నీళ్లు మోకాళ్ల లోతుండెను, ఇంక ఆయన వెయ్యిమూరలు కొలిచి నీళ్లగుండ నన్ను నడిపింపగా నీళ్లు మొల లోతుండెను. ఆయన ఇంకను వెయ్యి మూరలు కొలువగా నీళ్లు మిక్కిలి లోతై నేను దాట లేనంత నది కనబడెను, దాట వీలులేకుండ ఈదవలసినంత నీరుగల నదియాయెను. అప్పుడాయన నాతో ఇట్లనెను-నరపుత్రుడా, నీవు చూచితివిగదా అని చెప్పి నన్ను మరల నది యొద్దరికి తోడుకొనివచ్చెను. నేను తిరిగిరాగా నదీతీరమున ఇరు ప్రక్కల చెట్లు విస్తారముగా కనబడెను. అప్పుడాయన నాతో ఇట్లనెను-ఈ నీళ్లు ఉబికి తూర్పుగానున్న ప్రదేశమునకు పారి అరబాలోనికి దిగి సముద్రములో పడును, అప్పుడు సముద్రపునీళ్లు మంచినీళ్లు అగును. వడిగా పారు ఈ నది వచ్చుచోట్లనెల్ల జలచరములన్నియు బ్రదు కును. ఈ నీళ్లు అక్కడికి**

వచ్చుటవలన ఆ నీరు మంచి నీళ్లగును గనుక చేపలు బహు విస్తారములగును ఈ నది యెక్కడికి పారునో అక్కడ సమస్తమును బ్రదుకును. మరియు దానియొద్ద ఏన్గెదీ పట్టణము మొదలుకొని ఏనెగ్లా యీము పట్టణమువరకును చేపలు పట్టువారు దాని ప్రక్కల నిలిచి వలలు వేయుదురుబీ మహాసముద్రములో నున్నట్లు సకల జాతి చేపలును దానియందు బహు విస్తారముగా నుండును. అయితే ఆ సముద్రపు బురద స్థలములును ఊబిస్థలములును ఉప్పుగలవైయుండి బాగుకాక యుండును. నదీతీరమున ఇరుప్రక్కల ఆహారమిచ్చు సకలజాతి వృక్షములు పెరుగును, వాటి ఆకులు వాడి పోవు, వాటి కాయలు ఎప్పటికిని రాలవు. ఈ నదినీరు పరిశుద్ధస్థలములోనుండి పారుచున్నది గనుక ఆచెట్లు నెల నెలకు కాయలు కాయును, వాటి పండ్లు ఆహారమునకును వాటి ఆకులు ఔషధమునకును వినియోగించును."

అవును! ఇచ్చట మనం **జీవమునకు తెచ్చునటువంటి** వేరొక నది గురించి చదువుకున్నాం.

ఇదే నది గురించి మరలా మనం క్రింది వాక్యంలో చదువుకుంటాం -

**ప్రకటణ 22:1-2**

"మరియు స్ఫటికమువలె మెరయునట్టి జీవజలములనది దేవుని యొక్కయు గొర్రెపిల్ల యొక్కయు సింహాసనమునొద్దనుండి ఆ పట్టణపు రాజవీధిమధ్యను ప్రవహించుట ఆ దూత నాకు చూపెను. ఆ నదియొక్క ఈ వలను ఆ వలను జీవవృక్షముండెనుబీ అది నెల నెలకు ఫలించుచు పండ్రెండు కాపులు కాయును. ఆ వ ృక్షము యొక్క ఆకులు జనములను స్వస్థపరచుటకై వినియోగించును."

అవును! యొర్దాను నది అనునది **"మరణానికి నది"** **(సామెతలు 14:12)** మరొక నది **జీవానికి నది,**

అది **"ప్రాణం పోయునదిగా"** వున్నది.

ఈ రెండు గ్రంథములలో చూచిన విధంగా ఇది దేవుని రాజ్యములోని స్థానమును కల్గియున్నది.

**దీనిని మనం "జీవనది" అని ఎలా తెలుసుకొనగలం?**

**మృత సముద్రంలో కలిసే యొర్దాను నది అంతమయ్యేదిగా వెళ్తుంది కావున ఈ నీటికి జీవాన్ని ఇవ్వగలదా?**

దీనికి జవాబుగా క్రింది వాక్యంలో చదువుకుందాం-

**యెహెజ్కేలు 47:8,9**

**"...ఈ నీళ్లు ఉబికి తూర్పుగానున్న ప్రదేశమునకు పారి అరబాలోనికి దిగి సముద్రములో పడును, అప్పుడు సముద్రపునీళ్లు మంచినీళ్లు అగును. వడిగా పారు ఈ నది వచ్చుచోట్లనెల్ల జలచరములన్నియు బ్రదుకును. ఈ నీళ్లు అక్కడికి వచ్చుటవలన ఆ నీరు మంచి నీళ్లగును గనుక చేపలు బహు విస్తారములగును, ఈ నది యెక్కడికి పారునో అక్కడ సమస్తమును బ్రదుకును."**

అవును! **జీవము లేని** ఈ **మృత సముద్రమునకు** ఈ **నది జీవమును తెచ్చునదిగా** వున్నది.

ప్రస్తుతం ఈ **"జీవనది"** ఏమిటని మీరు అడుగ వచ్చును?

ఈ నది గురించి **మూడు గ్రంథాలలో** మనం చదువుకుంటాం.

**యెహెజ్కేలు 47:1/కీర్తనలు 46:4/ప్రకటన 22:1**

**"...మందిరము తూర్పుముఖముగా ఉండెను, నేను చూడగా మందిరపు గడపక్రిందనుండి నీళ్లు ఉబికి తూర్పుగా పారుచుండెను. ఆ నీళ్లు బలిపీఠమునకు దక్షిణముగా మందిరపు కుడిప్రక్కను క్రిందనుండి పారుచుండెను,"**

**"ఒక నది కలదు, దాని కాలువలు దేవుని పట్టణమును సర్వోన్నతుని మందిరపు పరిశుద్ధ స్థలమును సంతోష పరచుచున్నవి."**

**"మరియు స్ఫటికమువలె మెరయునట్టి జీవజలములనది దేవుని యొక్కయు గొర్రెపిల్ల యొక్కయు సింహాసనమునొద్దనుండి ఆ పట్టణపు రాజవీధిమధ్యను ప్రవహించుట ఆ దూత నాకు చూపెను."**

అవును! ఈ గ్రంథాలలో పొందుపరచినటువంటి నీరు మరియు నది సమస్త ప్రపంచానికి దేవుడు **"జీవజలముగా"** అనుగ్రహించు **సత్యానికి సూచనగా** వాక్యాను బంధమై యున్నది.

**ప్రకటన 22:17**

**"ఆత్మయు పెండ్లి కుమార్తెయు రమ్ము అని చెప్పుచునారుబీ వినువాడును**

**రమ్ము అని చెప్పవలెను, దప్పిగొనిన వానిని రానిమ్ము, ఇచ్ఛయించువానిని జీవజలమును ఉచితముగా పుచ్చుకొననిమ్ము.”**



**మెస్సీయా యుగంలో** మరణము మరియు పాపముల ప్రభావాల నుండి **స్వస్థత కొరకు** త్రాగనిమ్ము.

**అవునండి! ఎందుకనగా వేరెలా సమస్త మానవాళి “పాపము నుండి” స్వస్థత పొందగలదు?**

దీనికి జవాబుగా క్రింది వాక్యం కూడా చదువుకుందాం–

**యోహాను 17:17**

**“సత్యమందు వారిని ప్రతిష్ఠచేయుము, నీ వాక్యమే సత్యము.”**

అవునండి! **“పాప మార్గాల”** నుండి స్వస్థత **సత్యము** యొక్క శక్తి ద్వారా **మాత్రమే** కలుగుతుంది.



**ప్రియమైన సహోదరి సహోదరులారా ఇప్పటి వరకు మనపై సత్యము యొక్క ప్రభావము మీరు చూస్తున్నారా?**

ప్రస్తుతం ఈ నది యొక్క కొన్ని అసాధారణమైన లక్షణాలను చూద్దాం. దాని ప్రవాహాన్ని బట్టి క్రింది వాక్యంలో చదువుకొను విధంగా -

## యెహేజ్కేలు 47:3-6


**"ఆ మనుష్యుడు కొలనూలు చేత పట్టుకొని తూర్పు మార్గమున బయలు వెళ్లి వెయ్యి మూరలు కొలిచి ఆ నీళ్లగుండ నన్ను నడిపింపగా నీళ్లు చీలమండ లోతుండెను. ఆయన మరి వెయ్యి మూరలు కొలిచి నీళ్లగుండ నన్ను నడిపింపగా నీళ్లు మోకాళ్ల లోతుండెను, ఇంక ఆయన వెయ్యిమూరలు కొలిచి నీళ్లగుండ నన్ను నడిపింపగా నీళ్లు మొల లోతుండెను. ఆయన ఇంకను వెయ్యి మూరలు కొలువగా నీళ్లు మిక్కిలి లోతై నేను దాట లేనంత నది కనబడెను, దాట వీలులేకుండ ఈదవలసినంత నీరుగల నదియాయెను. అప్పుడాయన నాతో ఇట్లనెను-నరపుత్రుడా, నీవు చూచితివిగదా అని చెప్పి నన్ను మరల నది యొద్దరికి తోడుకొనివచ్చెను."**

ఇచ్చట మనం చూస్తున్నాం **క్రమక్రమంగా** ప్రవహిస్తూ మరియు "నీళ్ళు" **అధికమవ్వడం,** భూమి మీద ప్రతి జాతులవారికి **సత్యము క్రమక్రమంగా అధికమవుతూ** ప్రవహించడాన్ని తెలియజేయుచున్నది మరియు వారి జీవానికి సంబంధిత **"పునరుద్ధరణ లేక పునఃసృష్టిని"** సూచిస్తున్నది క్రింది వాక్యంలో కూడా చదువుదాం.

## మత్తయి 19:28

**"(ప్రపంచ)పునర్జన్మమందు మనుష్యకుమారుడు తన మహిమగల సింహాసనముమీద ఆసీనుడై యుండునపుడు..."**

లేక క్రింది వాక్యంలో కూడా చెప్పబడింది - **"అన్నిటికి కుదురుబాటు కాలములు..." (అపొ. 3:21)**



**నీళ్ళ యొక్క వివిధ స్థాయి** దేనిని సూచిస్తున్నది.

మనం చూస్తున్నాం **మానవుని శరీరాన్ని** కొలిచే సాధనముగా ఉపయోగించి యున్నారు.

## ఎందుకు?

ఇచ్చట మానవ శరీరం వివిధ జాతులుగా విడిపోయి యున్నటువంటి **సమస్త మానవాళిని** సూచించడానికి ఉపయోగించబడింది.

**ఈ నీటి యొక్క వివిధ స్థాయి ప్రపంచములోని వివిధ దేశాలలో సత్యము అంగీకరించబడి వ్యాప్తి చెందుతుండుటను సూచిస్తున్నది, కొనసూలు ప్రపంచంలోని వివిధ జాతులలోని మానవులందరిని సూచిస్తున్నది.**

ప్రారంభంలో మనం చూచినపుడు నీటి మట్టం/స్థాయి

## “నీళ్ళు చీలమండలోతుండెను”



ఈ చీలమండల స్థితి మానవ శరీర ఎత్తుతో పోల్చితే మిక్కిలి చిన్నది. లేదా చాలా తక్కువ.

ఈలాంటి **సత్యము** తనంతట చాలా **చిన్నదిగాను** మరియు ప్రపంచంలోనే **మిక్కిలి తక్కువగా** వున్నటువంటి **ఇశ్రాయేలు దేశమునకు** మాత్రమే ఇది వ్యక్తమగుతూ ప్రారంభమైనది.




అవును! దేవుని రాజ్యము మొదటగా **కనబడు** విధంగా ఇశ్రాయేలు దేశములో ఏర్పాటు అయింది మరియు **సత్యము** యొక్క **ఆశీర్వాదము** అక్కడ మాత్రమే మొదటగా ప్రవహించినదని క్రింది వాక్యంలో కూడా చదువుదాం.

**జెకర్యా 14:8**

**"ఆ దినమున జీవజలములు యెరూషలేములో నుండి పారి..."**

తరువాత మనం చదివాం

**"మోకాళ్ళ లోతుండెను" - మోకాళ్ళ మట్టుకు వున్న నీళ్లు శరీరము యొక్క 4వ వంతును1/4) సూచిస్తున్నది.**



ఇలాంటి **సత్యము** మరియు దాని ఆశీర్వాదమును తరువాత పొందుకొని అంగీకరించినటువంటి దేశంలో పావుభాగంగా వున్నటువంటి **ఇతరులను కాచి వేచి యుండాలి** ఫలితాలను చూడాలంటే!!



అవును! ప్రపంచంలోని జాతుల వారు **దేవుని** కనుగొనుటకు వస్తారు మరియు అతని **సత్యమును** ఇశ్రాయేలులో అన్వేషిస్తారని క్రింది వాక్యంలో చదువుకుంటాం-

## యెషయా 2:3

**“ఆ కాలమున సీయోనులోనుండి ధర్మశాస్త్రము యెరూషలేములో నుండి యెహోవా వాక్కు బయలు వెళ్లును. జనములు గుంపులు గుంపులుగా వచ్చి యాకోబు దేవుని మందిరమునకు యెహోవా పర్వత మునకు మనము వెళ్లుదము రండి ఆయన తన మార్గముల విషయమై మనకు బోధించును మనము ఆయన త్రోవలలో నడుతము అని చెప్పుకొందురు.”**

ఇచ్చట చాలా స్పష్టంగా వుంది!

జనములు గుంపులుగా వచ్చి దేవుని మరియు అతని రాజ్యాన్ని వెదుకుతూ మరియు దాని ఆశీర్వాదమును కూడా యెరుషలేములో వెదుకుతారు.



వెయ్యి మూరలు” - అనగా ఇది ఒక కాల పరిమితిని సూచిస్తున్నది. **తరువాత భాగం చదువుకుందాం -**

## “నీళ్లు మొల లోతుండెను”

ఈ **మొల(నడుము)** స్థాయి లేదా **సగముగా(1/2)** శరీరమును సూచించుచున్నది. శరీర భాగంలో క్రమంగా **సత్యము** మరియు దాని ఆశీర్వాదములను మరొక **పావు(1/4) భాగం** అంగీకరించి పొందుకున్న వారు ప్రపంచంలోనే సగముగా స్వచ్ఛందంగా వచ్చి-



దేవుని రాజ్యము ఏర్పాటులోనికి వచ్చినవారు అని క్రింది వాక్యంలో చదువుకుంటాం -

**జెకర్యా 8:22**

**“అనేక జనములును బలముగల జనులును యెరూషలేములో సైన్యములకు అధిపతియగు యెహోవాను వెదకుటకును, యెహోవాను శాంతిపరచుటకును వత్తురు.”**

తరువాత మనం చదువుకుందాం.

**“దాట వీలులేకుండ ఈదవలసినంత నీరుగల నదియాయెను” - మానవుని ఎత్తంత నిండుగా!**



అవును! అతి త్వరలో సమస్త **ప్రపంచ మానవజాతులందరు సత్యము** వద్దకును ఆయన రాజ్యమునకును మరియు దాని ఆశీర్వాదములకును వత్తురు !!

అవును! **“జీవిస్తున్న అన్నీ జాతులును”** ఆయన రాజ్యములోనికి రావల్సియున్నది మరియు రాజ్యము తన హద్దులను విస్తరించుకొని **సమస్త ప్రపంచాన్ని కప్పుతుంది**. ఈ ప్రవచన వాక్యం నెరవేరవలసి యున్నది,



క్రింది వాక్యంలో చదివినవిధంగా:-

**కీర్తనలు 72:8**

**"సముద్రమునుండి సముద్రమువరకు యూఫ్రటీసునది మొదలుకొని భూదిగంతములవరకు అతడు రాజ్యము చేయును."**

క్రమక్రమంగా పెరుగుతున్నటువంటి విధానము **దానియేలు 2:35లో** కూడా తెలుపబడింది. **<u>రాయి పర్వతముగా ఎదుగడం</u>**, దేవుని రాజ్యమును దాని ఆశీర్వాదమును క్రమక్రమంగా **అధికమవడంను** సూచిస్తున్నది. దీన్ని క్రింది వాక్యంలో కూడా చూడగలం -

**యెషయా 9:7**

**"ఇది మొదలుకొని మితిలేకుండ దానికి <u>వృద్ధియు</u> క్షేమమును కలుగునట్లు సర్వకాలము దావీదు సింహాసనమును రాజ్యమును నియమించును...."**

అవునండి! దేవుని రాజ్యము మరియు దాని ప్రభుత్వము లేక **సార్వభౌమాధికారము** అన్ని దేశములలోను క్రమక్రమంగా **పెరుగుతూ** వుండును దానికి **"మితిలేదు"** అనగా **క్రమంగా విస్తరించుకుంటూ** ఒకే విధంగా సమస్త ప్రపంచాన్ని నింపబోతున్నది.

**ఇది కూడా సూచిస్తున్నది యేసుప్రభువు తన రాజ్యకార్యముగా మొదటగా తెరచు తాళపు చెవిగా వున్నది.**

ఇదే మనం క్రింది వాక్యంలో చదువుకుంటాం -

**ప్రకటన 1:18**

**"...తాళపుచెవులు నా స్వాధీనములో ఉన్నవి."**

అవునండి! ఇదే **"మరణము"** లేదా ప్రపంచంలోని **"జీవిస్తున్న మృతులు"** యొక్క **మొదటి తాళపు చెవి (లూకా:9:60).**

అవును! రెండవ ప్రపంచం అంతం తరువాత **<u>జీవిస్తున్న</u>** వారికి ఇదియే పునరుద్ధరణ జీవం కొరకు మరియు

**<u>మరణ నాశన స్థితిలో వున్న</u>** వారిని కూడా ఇచ్చట **మృతులు** అని సూచిస్తున్నది.

**తరువాత ఈ క్రియ** మరియొక్క కార్యము ద్వారా అనుసరించబడుతుంది. దీనిని క్రింది వాక్యంలో కూడా చదువుకుంటాం.

## యెహెజ్కేలు 47:8,9

**"...ఈ నీళ్లు ఉబికి తూర్పుగానున్న ప్రదేశ మునకు పారి అరబాలోనికి దిగి సముద్రములో పడును, అప్పుడు సముద్రపునీళ్లు మంచినీళ్లు అగును!...ఈ నది యెక్కడికి పారునో అక్కడ సమస్తమును బ్రదుకును."**

అవును! ఈ **"సముద్రము"** నీళ్లను పొందుకున్న వెంటనే "స్వస్థత" పడుతుంది అనడం సూచిస్తున్నది, **మృత సముద్రంగా** వున్నటువంటి ఆ సముద్రం జీవాన్ని పొందుకొనుటను సూచిస్తున్నది.

మరియు ఆ సముద్రంలోని విస్తారమైన **"చేపలు" మానవ జాతిని** సూచిస్తున్నది **(మత్తయి 4:19).**

ఇది **నరకము** అనగా **సమాధి** లేక **సమాధులలోని మృతులకు రెండవ తాళపు చెవిగా** ఉపయోగపడుచున్నది.

ఇటువంటి రెండు మనుష్య జాతులవారు అనగా **"జీవిస్తున్నవారు మరియు మరణించినవారు"** కూడా జీవాన్ని పొందుకోవడానికి ప్రారంభిస్తారు. ఇది మరణము నుండి **పునరుద్ధరణ** కాలము తరువాత వాక్యాలలో కొనసాగిద్దాం.

## యెహెజ్కేలు 47:12

**"నదీతీరమున ఇరుప్రక్కల ఆహారమిచ్చు సకలజాతి వృక్షములు పెరుగును, వాటి ఆకులు వాడి పోవు, వాటి కాయలు ఎప్పటికిని రాలవు. ఈ నదినీరు పరిశుద్ధ స్థలములోనుండి పారుచున్నది గనుక ఆచెట్లు నెల నెలకు కాయలు కాయును, వాటి పండ్లు ఆహారమునకును వాటి ఆకులు ఔషధమునకును వినియోగించును."**

## ఈ యొక్క వృక్షములు మరియు ఆకులు దేనిని సూచిస్తున్నది?

వీటినే మరియొక చోట కూడా మరలా పొందుపరచియుండడం చూస్తాం –



ప్రకటన 22:2

**"...ఆ నదియొక్క ఈ వలను ఆ వలను జీవవృక్షముండెను, అది నెల నెలకు ఫలించుచు పంద్రెండు కాపులు కాయును. ఆ వృక్షము యొక్క ఆకులు జనములను స్వస్థపరచుటకై వినియోగించును."**

**ఈ వృక్షములు మరియు ఆకులు దేనిని సూచిస్తున్నది?**

**"వృక్షములు", "పండ్లు"** మరియు **"ఆకులు"** అను చిహ్నములు ఉపయోగించుట తిరిగి మనలను **ఏదేను తోటలోనికి** తీసుకొని వెళ్తుంది !!

ఇచ్చట **"జీవవృక్షము"** సూచిస్తున్నది జీవాన్ని **కొనసాగించడానికి** జీవనోపాదిని లేక **శాశ్వతమైన జీవాన్ని(ఆది:3:22).**

**ఈ చిహ్నము/గురుతులు యేమి అర్థాన్ని కల్గియున్నది?**

**వరుసగా చూద్దాం.**



**ఆకులు -** ఈనాటికాలంలో ఆకులను మందులుగాను మరియు వ్యాధులనుంచి స్వస్థత పొందుకోవడానికి ఉపయోగిస్తున్నారు.

**ఉదాహరణ:** భారతదేశంలో ఆయుర్వేద పద్ధతులద్వారా ఆకులను మరియు మూలికలను వ్యాధులనుంచి స్వస్థత పొందుటకు మందులుగా తయారుచేస్తున్నారు.

ఇచ్చట "ఆకులు" స్వస్థతను సూచిస్తున్నది. అనగా....

**భౌతికమైన, మానసికమైన, ఆర్థికమైన, ఉద్వేగపరమైన స్వస్థత మొదలగువాటిని సూచిస్తున్నది.**

కావున పశ్చాత్తాపపడి మారుమనస్సు పొందినవారు నెమ్మదిగా తిరిగి పరిపూర్ణతలోనికి వచ్చెదరు.

**ఈ విధానమునే పరిశుద్ధ గ్రంథమందు "పునరుద్ధరణ" అంటారు.**

దీనిని గురించి మనము క్రింది వాక్యములలో చదువుదాం-

**అపొస్తలుల కార్యములు 3:21**

"అన్నిటికి కుదురుబాటు కాలములు వచ్చునని దేవుడు ఆదినుండి తన పరిశుద్ధ ప్రవక్తలనోట పలికించెను. అంతవరకు యేసు పరలోక నివాసియైయుండుట ఆవశ్యకము."



**మత్తయి 19:28**

**"యేసు వారితో ఇట్లనెను (ప్రపంచ) పునర్జననమందు మనుష్యకుమారుడు తన మహిమగల సింహాసనముమీద ఆసీనుడైయుండునపుడు నన్ను వెంబడించిన మీరును.."**

అవును! ఆకులు **పునరుద్ధరణ** లేదా **పునర్జన్మను** లేదా సమస్త మానవాళియు అపరిపూర్ణత నుండి తిరిగి పరిపూర్ణతలోనికి స్వస్థత పొందడాన్ని సూచిస్తున్నది.

**పళ్లు** – ఇక్కడ పళ్లు **ఆహారమును** మరియు జీవమునిచ్చు జీవనాధరమును సూచించుటకు

ఇచ్చుట యిది **జీవమునిచ్చు ఆహారము** లేదా **జీవాహారమును** సూచిస్తున్నది. ఇది దేవునిరాజ్యములో సమస్త మానవాళికి **అందుబాటులోకి** తేబడును.

అవును! ఇది ఆత్మీయ ఆహారము లేక భుజింపదగినదిగా నున్న దేవుని వాక్యము అని క్రింది వాక్యములో చదువుకుందాం –

**యిర్మీయా 15:16**

**"నీ మాటలు నాకు దొరకగా నేను వాటిని భుజించితిని..."**



ఇదంతయు **"తినదగినది"**. మనము **లోబడినప్పుడు** లేక వీటి సూచనలను అనగా దేవుని వాక్యము యొక్క సూచనలను మరియు **ప్రోత్సాహాన్ని**

➡ **పొందుకున్నప్పుడు** వీటిని భుజించినవారమవుతాము.

ఇది జీవానికి **"మార్గమును"** మరియు దాని నిర్వహణను తెలియపరచును.

**కావున "నిత్యజీవాన్ని" దక్కించుకుంటారు.**

**నిత్యజీవం అనగానేమి?**

**మనకు దేవుడు నిత్యజీవాన్ని ఇచ్చాడా లేదా మనకు దానిని ఇవ్వబోతున్నాడా?**

మనం **"నిత్యజీవం"** గురించిన సమాధానమును క్రింది వాక్యములో చదువుకుందాం!

**1 యోహాను 5:11**

**" ...దేవుడు మనకు నిత్యజీవమును దయచేసెను, ఈ జీవము ఆయన కుమారుని యందున్నది."**

అవునండి! దేవుడు మనకు **యిప్పటికే** నిత్యజీవాన్ని యిచ్చియున్నాడు మరియు అది "తన కుమారుని యందువున్నదని" మనం చదువుకున్నాం.



అనగానేమి? ఈ జీవాన్ని కుమారుని యొద్ద నుండి ఎలా పొందగలము?

దీనికి సమాధానమును క్రింది వాక్యములో కనుగొనగలము-

**1 యోహాను 5:12**

**"దేవుని కుమారుని అంగీకరించువాడు జీవముగలవాడు, దేవుని కుమారుని అంగీకరింపనివాడు జీవములేనివాడే."**

**"కుమారుని అంగీకరించుట" అనగానేమి?**

అనగా **"స్వరూపము"** కలిగియుండుట - **కుమారుని యొక్క** స్వరూపమును గూర్చి క్రింది వాక్యములో చదువగలము-

**హెబ్రీ 1:9**

**"నీవు నీతిని ప్రేమించితివి దుర్నీతిని ద్వేషించితివి.."**

## అవును! ఇది "కుమారుని స్వరూపము" !

జీవమును పొందకోరువారందరు తప్పనిసరిగా ఇటువంటి **"స్వరూపమును" అభివృద్ధిపరచుకోవాలి**

- **"కూమారుని స్వరూపములోని"** అభివృద్ధి పొందే **క్రమ పద్ధతియందు**-
- మరియు ఆ **గుణలక్షణములు** దేవుని **దైవీక న్యాయప్రమాణము** అనగా **ప్రేమ శాసనము** సమస్త మానవాళికి అర్థం చేసుకోవడానికి **మార్గదర్శకంగా** ఉన్నది.

క్రింది విధముగా వివరించబడినదని కనుగొనగలం.

**మార్కు 12:30,31**

**"నీవు నీ పూర్ణహృదయముతోను, నీ పూర్ణాత్మతోను, నీ పూర్ణవివేకముతోను, నీ పూర్ణబలముతోను, నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలె ననునది ప్రధానమైన ఆజ్ఞ. రెండవది, నీవు నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింపవలె ననునది రెండవ ఆజ్ఞబీ వీటికంటె ముఖ్యమైన ఆజ్ఞ మరేదియు లేదని అతనితో చెప్పెను."**



అవును! **విధేయత,** దేవుని కుమారుని స్వరూపమును అర్థం చేసుకోవడానికి, అభివృద్ధి పరచుకోవడానికి చివరిగా

- "కూమారుని స్వరూపమును" కలిగియుండడానికి దారితీస్తుంది.

**ఆకరిగా** మనం **"జీవనదిని"** గూర్చినటువంటి మరియొక సంగతిని చదువుకుందాం

## యెహెజ్కేలు 47:11

**"అయితే ఆ సముద్రపు బురద స్థలములును ఊబి స్థలములును ఉప్పుగలవైయుండి బాగుకాక యుండును."**

## ఇది దేనిని సూచిస్తున్నది?

ఇది **"జీవనదిని" వ్యతిరేకించునటువంటి** జనసమూహమును సూచించుచున్నది.

వీరందరు వీరి **చిత్తానుసారముగా అవిధేయులుగా** వున్నవారని ఇచ్చట వివరించబడింది.

## యెషయా 26:10

**" దుష్టులకు దయచూపినను వారు నీతిని నేర్చుకొనరు వారు ధర్మక్షేత్రములో నివసించినను యెహోవా మహాత్మ్యము ఆలోచింపక అన్యాయము చేయుదురు."**

అవును! వీరందరు **ఇష్టపూర్వకముగా అవిధేయులుగా** వర్గానికి చెందిన ప్రజలు అనగా దేవునికి మరియు నీతిన్యాయ శాసనమును వ్యతిరేకించువారు.

**దేవునికి విరోధకులుగా** ఏర్పడువారు, సాతనువలెను మరియు పడిపోయిన దూతలవలెను

వీరు "కుమారుని స్వరూపమును" **ధరించుకొననివారు** మరియు వారి యిష్టపూర్వకముగా మరియొక **స్వరూపమును** పెంపొందించుకుంటారని వీరిని

## కీర్తనలు 52:3

**"మేలుకంటె కీడుచేయుటయు నీతి పలుకుటకంటె అబద్ధము చెప్పుటయు నీకిష్టము."**

అవును! ఇది **సాతాను యొక్క స్వరూపము** మరియు అతనిలో పడిపోయిన అందరి స్వరూపమైయున్నది.

**మానవజాతిలో కూడ కొంతమంది అటువంటి స్వరూపమును అభివృద్ధి చేసుకొనుచు కుమారుని స్వరూపమును కలిగియుండరు.**


వారు **“ఉప్పునకు అప్పగింపబడుదురు”** లేదా **రెండవ మరణములో శాశ్వతముగా నశింపచేయబడుదురు.** “ఉప్పునకు అప్పగింపబడుదురు” అనుదానికి గల అర్థమును క్రింది వాక్యములో చదువుకుంటాం–

**ఆదికాండము 19:26**

**“అయితే లోతు భార్య అతని వెనుకనుండి తిరిగి చూచి ఉప్పు స్థంభమాయెను.”**

లోతు భార్య **ఇష్టపూర్వకంగా అవిధేయులైనవారు** అనగా పాప మార్గము నుండి **త్రిప్పునటువంటి** నీతికరమైన సూచనలకు **లోబడడానికి తిరస్కరించినటువంటివారి** సమూహమును సూచించుచున్నది, మరియు ఇటువంటివారు **రెండవ మరణములో** నిర్మూలించబడుదురనియు, వీరి వద్ద జీవాన్ని పొందే యోగ్యత కనుగొనబడదు అని ఇచ్చుట సూచన పూర్వకమైన మాటలతో–

**“ఉప్పునకు అప్పగింపబడుదురు” అని చెప్పబడింది.**



అవును! ఈ రోజు మనం

## యొర్దాను నది

యొక్క గొప్ప మర్మమైన పాఠములను నేర్చుకున్నాము

మరియు **మృత సముద్రములోని నీళ్లకి జీవమిచ్చునటువంటి “జీవనదిని” గూర్చియు నేర్చుకున్నాము.**

**నిజాముగా! సకల విధమైన ఘనత మరియు మహిమ దేవునికి కలుగును గాక!**

# --ఆమెన్--






For Private Circulation Only

NOT FOR SALE

For more Subjects contact: 9244208043, 9701462845. E-mail: selva_1874@yahoo.co.in